www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 21, మే 2025 పేజీలు: 04



సమావేశానికి హాజరైన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం..

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఝాన్సీ రెడ్డి పిలుపు

పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు) -మే 20:

కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేస్తే గుర్తింపు వస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సంస్థగత నిర్మాణ సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్ సత్తా చాటాలని, ప్రతి కార్యకర్త గెలుపు కోసం సైనికుల వలే కృషి చేయాలని కోరారు. ప్రజల కోసం కాంగ్రెస్ నిస్వార్థంగా సేవలు అందిస్తుందన్నారు. కొత్త ప్రాతినిధ్యానికి తగిన ప్రాధాన్యత ఇవ్వడానికి సంస్థాగత నిర్మాణానికి కాంగ్రెస్ శ్రీకారం చుట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలమైన చరిత్ర కలిగిన పార్టీ అని,గతంలో ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని, రాబోయే

మిగతా 2లో..





స్థానిక ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఝాన్సీరెడ్డి

# ధాన్యం ట్రాన్స్‌పోర్టు లారీల జాడేది?

- కొనుగోలు కేంద్రాలలో రంగు మారి మొలకెత్తుతున్న ధాన్యం
- ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్ట్ ఓ పెద్ద కుంభకోణం
- లారీలు లేకున్నా పైరవీలతో కాంట్రాక్టులు
- నెలలు గడుస్తున్నా తరలించని ధాన్యం
- బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

ఆరుగాలం శ్రమించి పండించిన పంట కళ్ళముందే రంగు మారి మొలకెత్తుతుంటే రైతులు పడుతున్న గోస ఎవరికి పట్టడం లేదని బిసి పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లాలోని శ్రీరంగాపురం మండలంలో మిగతా 2లో..



# ఇందిరా సౌరగిరి జలవికాస సభ విజయవంతం

- చేసిన కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

2వ పేజీలో..







# స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

(మొదటిపేజీ తరువాయి..)

ఎన్నికల్లో మన పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని,ఒకే కుటుంబంగా, ఒకే లక్ష్యంతో ముందుకెళ్లితే విజయం మన సొంతం అవుతుందని, అంతేకాకుండా పార్టీ మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామస్థాయిలో మండల స్థాయి వరకు కార్యకర్తలు పని చేయాలని,ప్రతి ఒక్క కార్యకర్త ఓ సైనికుడిలా నిబద్ధతతో పనిచేయాలని, ప్రతి ఓటర్లకు పార్టీ సిద్ధాంతాలు, గొప్పతనం వివరించాలని, ఎన్నికలు సమీపిస్తున్న వేళ మనం ఒక్కటిగా ఉంటే ఎవరూ మన గెలుపును ఆపలేరన్నారు. ఇంచార్జీ ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి మండలంలో, ప్రతి బూత్ స్థాయిలో కార్యాచరణ రూపొందించాలని,పార్టీ సూచించిన అభ్యర్థుల విజయమే మనకు లక్ష్యంమని, అందుకోసం ప్రతి కార్యకర్త తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని,ప్రజల మద్దతు పొందేందుకు ఇంటింటా వెళ్లి ప్రచారం చేయాలని, కాంగ్రెస్ పార్టీ పాలనలో వచ్చిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేయాలని,ఇది కేవలం ఎన్నికలు గెలవడానికే కాక, ప్రజలకు మళ్లీ విశ్వాసం కల్పించే సమయమని అన్నారు. ఈ సమావేశంలో బ్లాక్,ఆయా మండలాల అధ్యక్షులు, మండల స్థాయి నాయకులు,యూత్ అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం ట్రాన్స్‌పోర్ట్ లారీల జాడేది?

(మొదటిపేజీ తరువాయి..)

గల వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి వరి ధాన్యం రాశులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరంగాపురం మండలంలో అధికారులు ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులు పడుతున్న ఇబ్బందులను కళ్ళు తెరిచి చూడాలని అన్నారు. నెల రోజులకు పైగా కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని తరలించకపోవడం వల్ల ధాన్యం రంగు మారి మొలకెత్తుతుందని అన్నారు. ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్ట్ పద్ధతిలో లారీలు పంపిణీ చేయడం కోసం అనుమతి పొందిన వ్యక్తులతో నిజంగా లారీలు ఉంటే ఎందుకు ధాన్యం తరలించడం లేదని ప్రశ్నించారు. కేవలం తమకు ఉన్న పలుకుబడితో పైరవీలు చేసి ట్రాన్స్ పోర్టు కాంట్రాక్ట్ పొందడం వల్ల నేడు ఈ పరిస్థితి ఉత్పన్నమవుతుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. రైతుల దీనస్థితి ఏ పార్టీ నాయకుడికి పట్టడం లేదని, రైతులను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నారని, రైతులు పండించిన ధాన్యం మొలకెత్తుతుంటే ప్రతి పక్ష పార్టీల నాయకులు కళ్ళు మూసుకున్నారా అంటూ ప్రశ్నించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా అధికార యంత్రాంగంతో చేసిన సమీక్ష సమావేశం కేవలం నీటి మీద బుడగ లాగే మారిందన్నారు. మంత్రి సొంత నియోజకవర్గంలోనే తరుగు పేరుతో రైతులను నిలువు దోపిడీ చేస్తుంటే పట్టించుకునే నాధుడే లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఇకనైనా సివిల్ సప్లయ్ అధికారులు మొద్దునిద్ర వీడి రైతులు పడుతున్న గోసను వెంటనే తీర్చాలని, లేదంటే బీసీ పొలిటికల్ జేఏసీ తరపున రైతులను సమీకరించి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్ జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, మండల అధ్యక్షులు ధర్మేంద్ర సాగర్ ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, రవి నాయుడు, బాలచంద్రయ్య, రవి సాగర్,రాధాకృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.



## ఆకేపోగు ప్రమోద్‌కు 'దళిత రత్న' అవార్డు

**నాచారం, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 20:**

దళితుల సాధికారత కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఆకేపోగు ప్రమోద్ కు దళిత రత్న అవార్డు లభించింది.దళిత హక్కుల పరిరక్షణ, సామాజిక సమానత్వం కోసం ఆకేపోగు ప్రమోద్ గత కొన్ని సంవత్సరాలుగా దళిత జాతి కోసం ఉద్యమాలు నిర్వహిస్తూ, చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆయన కృషికి గుర్తింపుగా ఆయనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'దళిత రత్న' అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్,దళిత సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

## ఇందిరా సౌర గిరి జలవికాస సభ విజయవంతం

- చేసిన కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-మే 20:**

అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ఇందిరా సౌర జల గిరిజన వికాస పథకానికి ప్రారంభించడానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేసిన అన్ని శాఖల అధికారులకు, పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం మీడియాకు తన నివాసం నుండి ఒక వీడియో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ రాష్ట్రంలో అచ్చంపేట నియోజకవర్గ కేంద్రాన్ని పైలెట్ ప్రాజెక్టు ద్వారా దేశంలోనే ఒక రోల్ మోడల్ గా ఉండేలా అన్ని వర్గాల రైతులకు సోలార్ విద్యుత్ నూటికి నూరు ఉచితంగా అందజేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు సీఎంకు నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం ఇంత దిగ్వి జయంగా పూర్తి కావడానికి ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ, ఎక్సైజ్ పర్యటన శాఖ మంత్రి జూ పల్లి కృష్ణారావు, ఎంపీ డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బా దావత్ సంతోష్, ఎస్పీ రఘునాథ్ గైక్వాడ్, అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు, పోలీస్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.



## భరోసా సెంటర్లతో ఎంతో మేలు

**మహబూబాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-మే 20:**

భరోసా సెంటర్లతో ఎంతో మేలు జరుగుతుందని సుధీర్ రామ్ నాథ్ కేకన్ అన్నారు. మంగళవారం జిల్లాలోని ఏర్పడి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా భరోసా సెంటర్‌లో, జిల్లా సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆద్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, బాధితులు భరోసా సెంటర్‌కి వచ్చినప్పటి నుండి వారికి కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలు అత్యవసర పరిస్థితులలో ఆర్థిక సహాయంని అందించడం జరుగుతుందని తెలిపారు. మూడవ వార్షికోత్సవం సందర్భముగా, భరోసా తరుపున నలుగురు బాధితులకు తక్షణ సహాయం కింద రూ.30,000లు చేతుల మీదుగా అందించడం జరిగింది. మూడు సంవత్సరాల నుండి భరోసా సెంటర్, బాధితులకు అందించిన సేవలను ఉద్దేశించి భరోసా నీ భరోసా స్టాఫ్ ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా తిరుపతిరావు, చంద్రమౌళి, టౌన్ దేవేందర్, రూరల్ సర్వయ్య, రూరల్ దీపికా, భరోసా సెంటర్ ఝాన్సీ గారు,షీ టీం సునంద, ధనమ్మ, చైర్‌పర్సన్ నాగవాణి, భరోసా సిబ్బంది జ్యోష్ణ,సాహిత్య, జయశ్రీ, బేబీ, పార్వతి, రేణుక, మౌనిక, సఖి మరియు షీ టీమ్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



# ధాన్యాన్ని వెంటనే దింపి లారీలను పంపించాలి

### -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
గోదాముకు, రైస్ మిల్లుకు వచ్చిన వద్ద లారీలను త్వరగా దింపుకొని పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఆత్మకూరు మండలంలోని లక్ష్మీ ఆగ్రో టెక్ గోదాము, రైస్ మిల్లును కలెక్టర్ సందర్శించారు. గోదాము ముందు వద్ద లోడుతో నిలబడి ఉన్న 7-8 లారిలను చూసిన కలెక్టర్ త్వరగా దించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, హమాలీల సంఖ్యను పెంచాల్సిందిగా ఆదేశించారు. అనంతరం వచ్చిన వద్ద నుండి ఎంత శాతం బియ్యం వస్తుంది, తరుగు ఏమైనా తీస్తున్నారా అని ట్రక్ షీట్ రికార్డులను తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా వచ్చిన లారీలను త్వరగా పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని



మిల్లరును ఆదేశించారు.

**ఇందిరమ్మ ఇళ్ళు**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు, మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఆత్మకూరు, అమరచింత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ,ప్రత్యేక అధికారుల ద్వారా సర్వే చేసిన వివరాలను పరిశీలించారు.

మొదటి విడతలో ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరగా గ్రౌండింగ్ చేయించాలని ఆదేశించారు.
రెండవ విడతకు సంబంధించి స్క్రూటినీ పూర్తి చేసి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు.
ఎట్టి పరిస్థితిలోనూ అర్హత లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి వీలు లేదని, ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఒకే ఇంటి ముందు ఇద్దరు కంటే ఎక్కువ మంది ఫొటోలు దిగి పెట్టడం, ప్లాట్ ముందు ఫోటోలు దిగింపెట్టడం వంటివి గమనించడం జరిగిందని ఇలాంటి వారి పేర్లు సిఫారసు చేయవద్దని ఆదేశించారు.
తహసిల్దార్ చాంద్ పాషా,ఎంపీడీఓ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
వనపర్తి జిల్లా కేంద్రంలో ని కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో నేడు నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే మేఘా రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తీసుకునే వ్యూహ ప్రతి వ్యూహాలకు పదును పెట్టేందుకు నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ పర్యవేక్షకులు సతీష్, సంజీవ్ ముదిరాజ్ లు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. అలాగే ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎంపీ మల్లు రవి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిలు రానున్నారని చెప్పారు.

## నైపుణ్యాలు పెంపొందించుకోవాలి మండల రిసోర్స్ పర్సన్ కవి రాజు

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు మే 20**
ఉపాధ్యాయులు వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల రిసోర్స్ పర్సన్ కవి రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో మండలంలోని ఆయా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఐదు రోజుల వృత్తాంతర శిక్షణ కార్యక్రమాన్ని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేయగా ప్రారంభించారు. ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని జిల్లా రిసోర్స్ పర్సన్ రాకేష్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల విద్యా బోధన పటిష్టం చేయటం, ముఖ్యంగా తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్, ఈవీఎస్ సబ్జెక్టులకు సంబంధించి వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వంటి వాటి పట్ల ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. నిత్యం విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించడంతోపాటు ఆకట్టుకునే పద్ధతిలో ఈ నెల 24 వరకు ఈ శిక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల హాజరు ఆన్లైన్ ద్వారా తీసుకోనున్నట్లు తెలిపారు. శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని, ఉపాధ్యాయులు ఇంకా మెరుగైన పద్ధతిలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఆర్పీలు మధుసూదన్ రెడ్డి, హరి సింగ్, నరేష్, సత్యనారాయణ, కవిరాజు, శ్రీకాంత్, శ్రీనివాస్, యాకూబ్ పాషా, ఉపాధ్యాయులు, సీఆర్పీలు సంతోష్, నిరంజన్, రమాదేవి, పాల్గొన్నారు.

# జనభేరి బహిరంగ సభను విజయవంతం చేయండి



### -శ్రీరంగాపురంలో పోస్టర్ ఆవిష్కరించిన రాచాల

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం... హక్కుల సాధనకై ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించతలపెట్టిన "జనభేరి" బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం శ్రీరంగాపూర్ రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నామని, గత ప్రభుత్వంలో ఎన్నో అక్రమ కేసులు పెట్టినా కూడా వాటిని ధైర్యంగా ఎదుర్కొని అనేక ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశామన్నారు.
ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇటీవల వనపర్తి జిల్లాలో చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు.
వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు జనభేరి సభలో ప్రస్తావిస్తామన్నారు.
సమగ్ర కుల గణన చేపట్టి,
బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు.
జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి, జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, మండల అధ్యక్షులు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్,రవి నాయుడు, బాలచంద్రయ్య, రవి సాగర్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## టీజేఎఫ్ పోస్టర్ విడుదల

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రవేశ మార్గంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం పోస్టర్ ను ఆ సంఘం నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరం 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న తరుణంలో ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్ లో సంఘం రాష్ట్ర ప్రతినిధులు అల్లం నారాయణ, మారుతి సాగర్ ల నేతృత్వంలో వేడుకలు జరపనున్నారు. ఈ వేడుకలకు వనపర్తి జిల్లా నుంచి టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టులు పోషించిన పాత్ర అత్యంత కీలకమైనదని, చారిత్రాత్మకమైనదని అన్నారు. ఉద్యమ తొలి రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం జర్నలిస్టులు చేసిన సాహసం మరవలేనిదన్నారు. ఈ 20 ఏళ్ల ప్రయాణంలో టీజేఎఫ్ రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటాలు, పార్టీలను, నాయకులను, సంస్థలను, సంఘాలను సమన్వయం చేసిందన్నారు. అప్పటి ప్రభుత్వాలు సభలు సమావేశాల నిర్వహణకు అనుమతులు ఇవ్వనప్పుడు జర్నలిస్టులే ముందుండి సమావేశాల సభలను నడిపించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు మోడల చంద్రశేఖర్, ఏబీఎన్ జానీ, కృష్ణ, సుంకరి రమేష్, గోవర్ధన్, తిరుపతయ్య, అశోక్ రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులను జూన్ 2 లోపు పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి నే డి ఫోకస్ న్యూస్:**



పైలెట్ ప్రాజెక్ట్ మండలంగా తీసుకున్న గోపాల్పేట మండలంలోని భూ భారతి దరఖాస్తులను జూన్ 2 లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో భూ భారతిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలో భూ భారతి చట్టం అమలును గోపాల్ పేట మండలాన్ని పైలట్ ప్రాజెక్టు గా తీసుకొని మే 5 నుండి 13 వరకు ప్రజల నుండి దరఖాస్తులు తీసుకోగా మొత్తం 573 దరఖాసులు వచ్చాయి. అందులో 155 సెక్సేషన్, 131 సాదా బైనామా, పెండింగ్ మ్యుటేషన్, అసైన్మెంట్ మొదలగు దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటినీ జూన్ 2 లోగా పరిష్కరించాల్సి ఉందన్నారు. తహసిల్దార్ లాగిన్ లో పరిష్కారం అయ్యే వాటిని త్వరగా పరిష్కరించి ఆర్డీఓ లాగిన్ కు సంబంధించి, కలెక్టర్ ద్వారా పరిష్కరించాల్సినవి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని తహశీల్దార్లు ఆదేశించారు. జూన్ 2 నుంచి జిల్లాలోని అన్ని మండలాల్లో అన్ని గ్రామాల్లో భూ భారతి చట్టం అమలు చేసేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉంటుందని అందుకు తగిన ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, గోపాల్పేట్ తహసిల్దార్ పాండు నాయక్, రాజు సెక్షన్ సూపరిండెంట్ మదన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేడు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే మెగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలోని గ్రామాలకు చెందిన లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని సూచించారు.

# బెస్ట్ అవైలబుల్ పథకంను వినియోగించుకోవాలి

**జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి మాడిశెట్టి. నరసింహస్వామి**

నేటి ఫోకస్ న్యూస్ మే 20 మహబూబాబాద్

2025-26 విద్యా సంవత్సరానికిగాను బెస్ట్ అనేలబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్ %ఽ% నాన్- రెసిడెన్షియల్) పథకం లో భాగంగా, ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేయడానికి, జిల్లాలోని ప్రయివేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం.నరసింహస్వామి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.



1వ తరగతి విద్యార్థులు (నాన్- రెసిడెన్షియల్) పథకం క్రింద 5వ తరగతి విద్యార్థులు ( రెసిడెన్షియల్) పథకం ద్వారా డ్రా పద్ధతి ప్రకారం కలెక్టర్ అద్వర్యంలో ఎంపిక చేయబడునని, ఇందుకు గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రెసిడెన్షియల్ పథకంలోని 5వ తరగతి విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్ వసతి, భోజన వసతితో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, మరియు నోట్ పుస్తకములకు గాను ప్రతి విద్యార్థికి రూ.42,000/- చొప్పున చెల్లించబడునన్నారు. బెస్ట్ అనేలబుల్ స్కూల్స్ (నాన్- రెసిడెన్షియల్) పథకం లో భాగంగా 1వ తరగతి విద్యార్థులకు ట్యూషన్, తో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకములకు గాను ప్రతి విద్యార్థికి రూ.28,000/- చొప్పున చెల్లించబడునన్నారు.

దరఖాస్తు ఫారముల కొరకు షెడ్యుల్డ్ కులముల అభివృద్ధి శాఖ జిల్లా సమీకృత కార్యాలయం రెండవ అంతస్తు (రూమ్. నెం. 17) నందు 20/05/2025 నుండి ప్రతి పని దినములలో ఉదయం: 10.30 నుండి సాయంత్రం: 5.00 గంటల వరకు దరఖాస్తు ఫారములు ఇవ్వబడును, పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు తేది: 26/05/2025 వరకు మాత్రమే ఈ కార్యాలయం నందు జిల్లలోని ప్రయివేట్ ఆంగ్ల మాధ్యమ స్వీకరించబడునని ఇట్టి అవకాశమును పాఠశాలలు సద్వినియోగం చేసుకోగలరని ఈ సందర్భంగా నరసింహస్వామి పేర్కొన్నారు.



# పూరి సురేష్ శెట్టి త్వరగా కోలుకోవాలి

**-బిజెపి నేత అయ్యగారి ప్రభాకర్ రెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ఆర్యవైశ్య సంఘం నేత పూరి సురేష్ శెట్టిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మంగళవారం ఆయన నివాసంలో పరామర్శించారు. ఇటీవల కర్నూల్ లో శస్త్ర చికిత్స చేయించుకుని వనపర్తి లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ప్రభాకర్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి శస్త్ర చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే కోలుకొని ఆర్యవైశ్య సంఘానికి, బిజెపి పార్టీకి మరిన్ని సేవలు అందించాలని కోరారు.

# రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించి ప్రోత్సహించాలనీ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం మిరాస్పల్లి వద్ద ఉన్న కొండా రెడ్డి సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. వ్యవసాయ క్షేత్రంలో ఎలాంటి రసాయన ఎరువులు, పిచికారీలు వాడకుండా 20 ఎకరాల్లో రైతు సాగు చేస్తున్న వంగడాలను పరిశీలించారు. ఎలాంటి ఎరువులు వాడుతారు, ఎరువులు ఏ విధంగా తయారు చేస్తున్నారు, ఏ రకమైన వ్యవసాయం చేస్తున్నారు, లాభం ఎలా గడిస్తున్నారు అనే అనేక అంశాలను కలెక్టర్ రైతు కొండా రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ వ్యవసాయ రంగంలో ఇంత సాంకేతికత, నైపుణ్యం ఎక్కడి నుండి పొందారు అని రైతును ప్రశ్నించారు.



ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా సాగు చేస్తున్న మామిడి, బత్తాయి, జామ, బొప్పాయి, ఇతర అంతర్గత పంటలను పరిశీలించారు. వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన కలెక్టర్ జిల్లాలోని ఇతర పెద్ద రైతులను చూపించి సేంద్రీయ వ్యవసాయం పై అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. అదేవిధంగా పామాయిల్ సాగు వైపు రైతులను మళ్లించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయ భాస్కర్, కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి, రైతు కొండారెడ్డి ఉన్నారు.

# భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

**-ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి రవి నాయక్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి మిగిలిపోయిన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి జి. రవి నాయక్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన ఇరిగేషన్, రెవెన్యూ, సర్వే ల్యాండ్ అధికారులతో ఇరిగేషన్ భూసేకరణ అంశము పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ వర్షాకాలం వచ్చేస్తే రైతులు పంటలు వేసుకుంటారని అప్పుడు సర్వే చేయడం ఇబ్బందిగా ఉంటుందన్నారు. అందువల్ల వారం పదిహేను రోజుల్లో మిగిలిపోయిన భూసేకరణకు సర్వే పూర్తి చేయాలని సూచించారు.

సర్వే చేసేందుకు సర్వే ల్యాండ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో వెళ్లి పూర్తి చేయాలని ఆదేశించారు.

గోపాలపేట, బుద్దారం, ఘనపూర్, రేవల్లి తదితర మండలాల్లో చేయాల్సిన భూసేకరణ పై కూలంకషంగా చర్చించారు. రైతులను ఒప్పించి సర్వే పూర్తిచేయాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో ఇరిగేషన్ కు సంబంధించి భూసేకరణ సకాలంలో పూర్తి చేసి ఆయకట్టు పెంచేందుకు



చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. 15 రోజుల్లో సర్వే చేయించి అవార్డు స్టేజి కి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఇరిగేషన్ ఎస్. ఈ ఇరిగేషన్ సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, డి. ఈ లు, తహశీల్దార్లు, సర్వే ల్యాండ్ అధికారులు తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.



# దయాకర్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 20

పాలన చేతకాకే అధికార పార్టీ నాయకులు మాజీ మంత్రి దయాకర్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు ఆరోపించారు.

మాజీ మంత్రి దయాకర్ రావు పై కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం డివిజన్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం బీఆర్ఎస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....పాలకుర్తి నియోజకవర్గం లో దయాకర్ రావు చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని, స్థానిక ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. దయాకర్ రావుకు రైఫిల్ , ట్రిగ్గర్ నేనే అని ఝాన్సీ రెడ్డి అవాకులు చవాకులు పేలడం సిగ్గుచేటు అన్నారు. సొంత పార్టీని చక్కదిద్దుకోలేని ఝాన్సీ రెడ్డి బీఆర్ఎస్ ను, దయాకర్ రావు విమర్శించడం హాస్యాస్పదమన్నారు. ఝాన్సీ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని... లేకపోతే బీఆర్ఎస్ కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే అన్ని రంగాల్లో విఫలమైందని, నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో ఎమ్మెల్యే విఫలమైందని విమర్శించారు. దయాకర్ రావు తెచ్చిన పనులు తమవిగా చెప్పుకుంటూ కాలం గడుపుతున్నారని పేర్కొన్నారు. పాలన చేతకాని ఎమ్మెల్యే పదవి కి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, పసునూరి నవీన్, ఈదురు ఐలయ్య, మునావత్ నరసింహ, నాయకులు మంగళపల్లి శ్రీనివాస్, పల్లా సుందర రామిరెడ్డి, పుస్కూరు శ్రీనివాసరావు, ధరావత్ గాంధీ నాయక్, తూర్పాటి చిన్న అంజయ్య, జినుగు అనిమిరెడ్డి, పేరం రాము, రంగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వన్ నేషన్, వన్ ఎలక్షన్ కు కాంగ్రెస్ వ్యతిరేకం

**-హైదరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి కొంపల్లి మాధవి లత**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



ఒకే దేశంలో ఒకే ఎన్నిక చట్టానికి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమని హైదరా బాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొం పల్లి మాధవి లత అన్నారు. మంగళ వారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో బిజెపి జిల్లా అధ్య క్షులు నారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన్ నేషన్, వన్ ఎలక్షన్ చట్టం అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జమిలి ఎన్నికలు జరిగాయని అదే మాదిరిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వన్ నేషన్, వన్ ఎలక్షన్ చట్టాన్ని తెస్తే కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని మండి పడ్డారు. అభివృద్ధిలో పయనించడం కాంగ్రెస్ కు ఏ మాత్రం ఇష్టం లేదని దేశంలో ప్రతి ఓటర్ కు ఎలక్షన్ కమిషన్ 1475 రూపాయలు ఖర్చు పెడుతుందని పార్లమెంట్ ఎన్నికలకు ఆరు లక్షల కోట్లు శాసనసభ ఎన్నికలకు మూడు లక్షల కోట్లు ఖర్చు అవుతున్నట్లు ఆమె వివరించారు. అలాగే శాసనమండలి, జిల్లా పరిషత్, మండల పరిషత్, మునిసిపల్, సర్పంచ్, సింగిల్ విండో ఎన్నికలకు లెక్కలేనంత వ్యయం అవుతుందని అన్నారు. దేశంలో శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు ఏకకాలంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఏకకాలంలో నిర్వహిస్తే లక్షల కోట్ల ప్రజాధనం పేదల సంక్షేమ పథకాలకు, రక్షణ వ్యవస్థలకు వినియోగించుకొని దేశాన్ని అభివృద్ధి పథంలో ప్రపంచ దేశాల సరసన నిలబెట్టే అవకాశం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అహన్య రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, నాయకులు శ్రీశైలం రామన్ గౌడ్ జ్యోతి రమణ సుమిత్రమ్మ కుమారస్వామి సీతారాములు పెద్దిరాజు మనివర్ధన్ సాగర్ బోయిళ్ళ రాము రాజశేఖర్ గౌడ్ అశ్విని రాధ రాఘవేందర్ గౌడ్ వారణాసి కల్పన ఎండి. ఖలీల్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.